తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
27 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

# సమాజానికి ఆదర్శం

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వార్తా లోపలి పేజీలో

# సిరిసిల్లాలో ముదిరాజ్ సింహ గర్జన

### హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** ముదిరాజ్ సమాజం కోసం, మన హక్కుల కోసం గట్టిగా మాట్లాడే శక్తి మనకు ఉండాలని. ఎక్కడ మన సమస్య కనిపించినా అక్కడ ధైర్యంగా మన గొంతు వినిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సిరిసిల్లలోని జూనియర్ కళాశాల మైదానంలో బీసీ,డీ నుండి బీసీ,ఏ గా మార్చాలని కోరుతూ ముదిరాజ్ సింహ గర్జన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూనేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచే బలహీన వర్గాల సమస్యలపై పోరాటం చేయడం నేర్చుకున్నానని గుర్తు చేసుకున్నారు. మన బలం ఐక్యతలో ఉంది. పార్లమెంటులో అయినా, శాసనసభలో అయినా మన హక్కుల కోసం గట్టిగా మాట్లాడే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా బీసీ సమాజం సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తున్నానని.కాంగ్రెస్ పార్టీ గతంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. శ్రీహరి నాయకత్వంలో, బండ ప్రకాశ్ మార్గదర్శకత్వంలో ముదిరాజు, బీసీ సమాజ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం తో పాటు మన ముఖ్యమైన నాయకులతో కలిసి త్వరలో ముఖ్యమంత్రి ని కలిసి మన సమస్యలను వివరించి, పరిష్కారానికి ఒక కార్యాచరణ రూపొందించుకునే ప్రయత్నం చేద్దామన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని అడిగే హక్కు మనకు ఉంది. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని, అదే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని ప్రకటించి జన గణనలో కుల గణన బిసి ల అంశాన్ని చేరుస్తామని చెప్పి మోసం చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన

వార్తా లోపలి పేజీలో

# ఏసీబీ వలలో మెట్‌పల్లి సీడీపీఓ

### రూ.63 వేల లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్న అధికారులు



వార్తా 2వ పేజీలో..



# బీసీ సంక్షేమ పథకాలపై చర్చించిన..

### ○బీసీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన బీసీ వెల్ఫేర్ కమిటీ సమావేశంలో తెలంగాణ శాసనసభ బీసీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ సంక్షేమ పథకాలు, బీసీల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో చర్చించారు.బీసీలకు మరింత ప్రయోజనం చేకూరేలా సంక్షేమ పథకాల అమలు, తదుపరి చర్యలపై సమావేశంలో సమీక్షించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నవీన్‌యాదవ్,రామారావు పవార్,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాయికల్ జలపాతాన్ని సందర్శించిన హుజురాబాద్ ఏసిపి మాధవి



**సైదాపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** సైదాపూర్ మండలంలోని రాయికల్ వాటర్ ఫాల్స్ నీ సందర్శించిన హుజురాబాద్ ఏసిపి మాధవి ఎస్సై స్వాతి శనివారం రోజున సందర్శించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రతి పర్యాటక్కుల వివరాలు నోట్ చేసుకోవాలని ఉదయం 10.00 నుండి సాయంత్రం 4.00 వరకు పర్యాటక్కులని పంపాలని ఆ తరువాత అనుమతి ఇవ్వరాదు అని పూర్తిగా ఎటువంటి మద్యపానం ఇక్కడ సేవించరాదు వాతావరణం అనుకూలంగా లేకపోతే లోనికి అనుమతి లేదు రాయికల్ గ్రామపంచాయతీ నుండి సెక్యూరిటీ గార్డ్ నీ ఏర్పాటు చేయడం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ నీ ప్రతి రోజు పోలీస్ ప్రహర ఉంటుందన్నారు వారితో పోలీసు సిబ్బంది చాడ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లాలో ముదిరాజ్ సింహ గర్జన

## హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

అవసరం ఉందన్నారు.తెలంగాణలో బీసీల జనాభా ఎంత ఉందో తెలుసుకోవడానికి కులగణనకు మద్దతు ఇచ్చామని వివరించారు.అదే విధంగా దేశవ్యాప్తంగా కులగణన జరిగి బీసీల జనాభా అధికారికంగా వెల్లడించాలని,"జిత్నీ ఆబాది ఉత్నే ఇసేదారి" అనే సూత్రం ప్రకారం జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు, ప్రాతినిధ్యం ఉండాలనే డిమాండ్ బలంగా వినిపించాలని.నేతన్నలు, గీత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందుతున్న విధంగానే ఇతర వృత్తి కులాలకు కూడా 50 ఏళ్లకే పెన్షన్ అందించే అంశంపై కార్యాచరణ రూపొందించాలని, యాదవులు, మత్స్యకారులు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, ముదిరాజులు, బుద్ధిరాజులు తదితర వృత్తి ఆధారిత కులాల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని.బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఈ అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో కుల సంఘాలు, కుల భవనాలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ముదిరాజ్ కుల ఆత్మగౌరవ భవనానికి 5 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు.ముదిరాజ్ కార్పొరేషన్ ను 50 కోట్లు కేటాయించడం జరిగిందని,అన్ని కుల సంఘాలు తమ భవనాల నిర్మాణాన్ని ప్రారంభించుకునేలా సహకారం అందించాలన్నారు..ఈ భవనాలు కేవలం సమావేశాలకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే విద్యార్థులకు వసతి, చదువు, పోటీ పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడాలని,మన కుల భవనాలు భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగం, పోటీ పరీక్షలకు మార్గదర్శక కేంద్రాలుగా మారాలనిముదిరాజు సమాజం ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు మన జనాభా, మన సమస్యలు, మన హక్కుల గురించి మరింత ఐక్యంగా మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు.కులాల మధ్య విభేదాలు కాకుండా పరస్పరం సమస్యలను పరిష్కరించుకుంటూ బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రతి వృత్తి అభివృద్ధి చెందేలా, ఆ వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ భారీ బహిరంగ సభలో మంత్రులు వాకిటి శ్రీహరి, శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి సంగీతం శ్రీనివాస్ సూరదేవరాజు, కోడి అంతయ్య కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే సేవా గుణం అభినందనీయం

## మంథని సీఐ బుద్దే స్వామి

**మంథని, సెప్టెంబర్ 26, (జనంసాక్షి):**




చిన్న వయసులోనే చిన్నారికి సేవా గుణాన్ని నేర్పించడం అభినందనీయమని మంథని సీఐ బుద్దే స్వామి అన్నారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన తాటి విజయకుమారస్వామి (పోలీస్ కానిస్టేబుల్ విజయ్) కుమారుడు చిన్నారి తాటి సాయివర్ధన్ 5వ పుట్టినరోజు సందర్భంగా శనివారం మంథని సీఐ కార్యాలయంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన 5 నిరుపేద కుటుంబాలకు 9 రకాల నిత్యవసర వస్తువులతో కూడిన కిట్లను సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా కాకుండా పేదలకు సాయం చేస్తూ జరుపుకోవడం సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. తండ్రి విజయకుమారస్వామి మాట్లాడుతూ కేవలం కేక్ కట్ చేయడమే కాకుండా ఇతరులకు సహాయం చేసే గుణాన్ని చిన్నప్పటి నుండే నేర్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

# రోడ్డున పడ్డ కలం గుండె..

**పాత్రికేయుడిగా.. ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలు..**

**నారాయణ మృతి.. దిక్కుతోచని స్థితిలో కుటుంబం**

గంభీరావుపేట: **(జనంసాక్షి):**



పేదరికంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పాత్రికేయుడిగా, ఆర్ఎంపీ వైద్యుడిగా ప్రజలకు సేవలందించిన కొల్లమద్ది గ్రామానికి చెందిన ఎడబోయిన నారాయణ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కొన్నేళ్లుగా పాత్రికేయ వృత్తితో పాటు ఆర్ఎంపీ వైద్యుడిగా గ్రామ ప్రజలకు తనవంతు సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. నారాయణ మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. మృతుడికి భార్య ఎడబోయిన సరితతో పాటు పిల్లలు ప్రణవి (13), శ్రీనిత్య (9), సుహాన్స్ (5) ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న నారాయణ మృతి చెందడంతో చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబాన్ని దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సేవా సంస్థలు పెద్ద మనసుతో ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబానికి అండగా నిలిచి పిల్లల చదువుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గంభీరావుపేట పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆస్మి

## నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్

**గంభీరావుపేట సెప్టెంబర్ 26 జనంసాక్షి;**



గంభీరావుపేట పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆస్మిని నియమిస్తూ జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఆస్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అహ్మదుల్లా హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్, మండల అధ్యక్షులు, జిల్లా వర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, ప్రముఖులు, పుర ప్రముఖులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సయ్యద్ ఆస్మి పేర్కొన్నారు.



# పిల్లల రక్షణపై అవగాహన సదస్సు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**

కేరళ మోడల్ హై స్కూల్ సుల్తానాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లల రక్షణ సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ, విద్య ప్రతి చిన్నారికి ప్రాథమిక హక్కు అని, విద్య ద్వారా జ్ఞానం సంపాదించి జీవితంలో అభివృద్ధి సాధించవచ్చని విద్యార్థులకు తెలిపారు. చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత పాఠశాలలో జరిగిన విషయాలను వారితో మాట్లాడాలని సూచించారు. పిల్లలను మొబైల్ ఫోన్, సోషల్ మీడియా యాప్‌లకు దూరంగా ఉంచాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు.బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. పిల్లలతో బిక్షాటన చేయించడం నేరమని, ఇలాంటి ఘటనలు కనిపిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని కోరారు.సోషల్ వర్కర్ శ్యామల పిల్లల రక్షణకు సంబంధించిన వివిధ చట్టాలపై, ముఖ్యంగా ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓ ఆర్ డబ్ల్యు,కల్పన బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరి ణామాలు,వాటిని నివారించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లిరాజయ్య చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి బాలల పరిరక్షణ విభాగపు అధికారులు,సోషల్ వర్కర్ శ్యామల ఓ ఆర్ డబ్ల్యు కల్పన సిజు ఎస్.నాయర్,హెడ్ మాస్టర్ స్మిత ఎస్ నాయర్,రాజయ్య,కిరణ్ కుమార్,రాజు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ట్రేడ్ ఎక్స్ పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ మహంకాళి స్వామి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

హైదరాబాద్ శంషాబాద్‌లో జరుగుతున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పోస్టర్‌ను రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు.అనంతరం ప్రతి సంవత్సరం జరిగే ఈ ట్రేడ్ ఎక్స్ పోస్టర్ ప్రతి ఒక్క ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ నైపుణ్యాన్ని పెంచుకొవటానికి కొత్త టెక్నాలజీని అప్డేట్ చేసుకోవటానికి ఇలాంటి ట్రేడ్ ఎక్స్ ఉపయోగపడతాయన్నారు.ప్రతి ఒక్కరు ఈ ట్రేడ్ ఎక్స్‌కు వెళ్లి నైపుణ్యాన్ని పెంచుకోవాలని మేయర్ సూచించారు.వచ్చే నెల 4న (ఆదివారం) ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎక్స్‌కు బస్సులో వెళ్లడానికి సిద్ధంగా ఉండాలన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు నెలికంటి రాము, దాసరి సాంబమూర్తి, గడ్డం శ్రీనివాస్, సంజీవ్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శనిగరపు మల్లేష్, ప్రధాన కార్యదర్శి దుస్స మహేష్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, రాష్ట్ర మాజీ మహిళ ప్రధాన కార్యదర్శి దమ్మాల తులసి, రెడ్డి భాస్కర్, చిప్ప కుమారస్వామి, గడమల్ల రఘు,ఎంబరి గంగాధర్, దాగం రాకేష్, కోడి రామకృష్ణ, దాసరి కిషోర్, మోరవిక్రమ్,దాసరి కిరణ్,బిసాడి శివప్రసాద్,ములుకుంట్ల శ్రీనివాస్,నస్పూరి రమేష్,కల్లెపల్లి సాగర్, తదితర 50 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# చిన్నకలువల సహకార సంఘం అభివృద్ధికి కృషి

## చైర్మన్ గౌరవెల్లి మురళీధర్‌రావు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :



చిన్నకలువల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ శనివారం చైర్మన్ గౌరవెల్లి మురళీధర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.సంఘ కార్యదర్శి వి.రమేష్ 2025,26 ఆడిట్ నివేదిక, జమా ఖర్చులు,ఆస్తులు, అప్పులు,రుణాలు,వసూళ్ల శాతం తదితర వివరాలను సభలో చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు.గత పాలకవర్గాల కృషితో గోదాములు,పెట్రోల్ పంపు ఏర్పాటు జరిగాయని అతిథులు పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆశీస్సులతో రైతులకు మరింత సేవలందిస్తామని చైర్మన్ మురళీధర్‌రావు తెలిపారు. చిన్నకలువలలో డీసీసీబీ సహకారంతో ఫంక్షన్‌హాల్, గోల్డ్‌లోన్ లాకర్ సౌకర్యం, చిన్నబొంకూరులో మినీ మిల్క్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం చైర్మన్,పాలకవర్గ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు,వ్యవసాయ అధికారులు,సర్పంచులు,రైతులు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత యువకుడి పై పాచిక దాడి: ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :



సభ్య సమాజం తలదించుకునే విధంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో దళిత యువ కుని పై విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన సంచలనం సృష్టించింది.పోలీసులను ఆశ్రయించడంతో దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.వివరాలలోకి వెళితే సుల్తానాబాద్ పట్టణం పూసాల రోడ్డులో నివాసం ఉండే చిలుక ఉదయ్ గత పది సంవత్సరాలుగా పట్టణంలోని నందిని కాన్వ్యాక్చరరిలో కూలీగా పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న సమయంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పట్టణానికి చెందిన మునిగంటి రంజిత్ మునిగంటి శ్రావణ్ గోపిడి ఓంకార్ అను ముగ్గురు వ్యక్తులు ఉదయ్ ని కారులో ఎక్కించుకొని నీరుకుల్ల శివారు లోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి ఉదయ్ బట్టలు ఊడదీసి నగ్నంగా ఉంచి కర్రలు రాళ్లతో విచక్షణ రహితంగా తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. వెంటనే ఉదయ్ అన్న చిలుక శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.



# చాకలి ఐలమ్మ వీరవనిత

**- భూస్వామ్య పెత్తందార్ల,గుండెల్లో నిద్రపోయిన చాకలి ఐలమ్మ**

**- ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**
చాకలి ఐలమ్మ భూస్వామ్య పెత్తందార్ల ను జరగడలాడించి వారి గుండెల్లో నిద్రపోయిన వీరవనిత చాకలి ఐలమ్మ అని భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ బడుగు బలహీన వర్గాల కొరకు పెత్తందారుల భూస్వాముల జమీందారుల గుండెల్లో వణుకు పుట్టించిన వీర వనిత చాకలి ఐలమ్మని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, కామిని రాజేంద్రప్రసాద్, లంక శంకర్, కందునూరి కుమార్, చిట్టవేణి సదయ్య, ఎల్లంకి రాజన్న, భూసారపు సంపత్ గజబింకర్ పవన్,, శేఖర్ మాస్టర్,అమ్ముల కుమార్ వీరితోపాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం**

**- ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**
తెలంగాణ మట్టి ఆత్మగౌరవానికి,వీరత్వానికి నిలువెత్తు రూపం వీరనారి చాకలి ఐలమ్మ అని పలు పార్టీల నేతలు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు.శనివారం చాకలి ఐలమ్మ జయంతి నీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపాన ఉన్న ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, దొరల అరాచకాలు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని తన భూమి, తన హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.మహిళల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన బాటలోనే మనం పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ మండల రజక సంఘం నాయకుల తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,బిజెపి పార్టీ శ్రేణులు వివిధ కుల సంఘాల నేతలు,పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**- మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్ల పంపిణీ**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన ధీరవనిత చిట్యాల (చాకలి )ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో మానసిక వికలాంగ సంరక్షణ కేంద్రంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ – "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గర్వకారణం. ప్రజల సేవే మా లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షులు నిటూరి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు మైసయ్య,దీపక్ శ్రీనివాస్,రాజు, నీరజ్,నిఖిల్,సాయి,సతీష్ హనీ,బబ్బులు చాతలశివ,రజక.సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ హాలులో శనివారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యస్ ఓ టు జియం చంద్రశేఖర్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యస్ ఓ టు జియం చంద్రశేఖర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి అని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన ఆమె,తనకు కౌలుకు వచ్చిన భూమిని దొరలు అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ధైర్యంగా ఎదిరించి పోరాడారని తెలిపారు.భూమి కోసం, రైతుల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు.దొరల ఆధిపత్యం, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా నిలబడి ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని తెలిపారు.అదేవిధంగా నిజాం పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో కూడా చాకలి ఐలమ్మ ధైర్యంగా పాల్గొన్నారని తెలిపారు.ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందని అన్నారు.చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ ఆదర్శమని,ఆమె ధైర్యం,పట్టుదల,పోరాట స్ఫూర్తిని సింగరేణి ఉద్యోగులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని జీఎం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మిబాయి,పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గుర్తింపు సంఘం జీఎం ఆఫీస్ ప్రతినిధి ఇజ్జగిరి రాజు, అధికారులు మోహన్‌రావు, హనుమంతరావు, ఆఫీస్ సూపరిండెంట్ దేవాచారి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక లేబర్ కోర్టు ఎదురుగా వున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి శనివారం నివాళులర్పించారు.చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దొరలు, భూస్వాముల పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.బెదిరింపులు,లాఠీ దాడులకు ఆమె ఏమాత్రం భయపడకుండా ధైర్యంగా పోరాడారని తెలిపారు.చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శమని, ఆమె చరిత్ర సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరుకొండ అపర్ణ, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, అందె రాజ్‌కుమార్,బూడిద హర్ష, నడిగోటు రాజేందర్, కొట్టే నరేష్, వాకులాభరణం వేణు, మీశా వికాస్, చిట్టం అంజి, శిలారపు కళ్యాణ్, బొడ్డుపల్లి రంజిత్, ఆరుకొండ తిరుపతి, జక్కన బాలకిషన్, జక్కుల ప్రవీణ్, ఉప్పల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

**- మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక..**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెత్తందార్ల దురాగతాలకు, నాటి నిరంకుశ రజాకార్లు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ మొక్కవోని ధైర్యంతో పోరాడిన తీరు అందరికీ ఆదర్శనీయమని అన్నారు.ఆమె సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని,ఆమె ధైర్యసాహసాలు,పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీ అన్నారు.చాకలి ఐలమ్మ త్యాగం,పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని పేదలు,బలహీన వర్గాలు,బాధితులకు అండగా నిలిచి సేవ చేయాలని,పోలీసులుగా ప్రజలకు భరోసా కల్పించడం, బాధితులకు న్యాయం అందించడం మన బాధ్యత అని అన్నారు.ఈ జయంతి సందర్భంగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని,అదే చాకలి ఐలమ్మకు మనం అందించే నిజమైన నివాళి అని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, సీసీ సందీప్, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అదనపు కలెక్టర్ భుజంగరావు పిలుపునిచ్చారు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనంసాక్షి



బిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసహసాలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్ పాలకవర్గ సభ్యులు పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

**సదాశివనగర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**

సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ పలువురు నాయకులు, కులబాంధవులు ఆమె సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్రియాల్ సంగన్న, మండల అధ్యక్షులు తిమ్మోజివాడి రాజన్న, మాజీ మండల అధ్యక్షులు పొన్నం రాజయ్య, సదాశివనగర్ గ్రామ అధ్యక్షులు ఇస్త్రీ రాజన్న, మండల గౌరవ అధ్యక్షులు కొత్తంటి నరసింహులు, జిల్లా డైరెక్టర్ దుబ్బాక ఆ శన్న, నగర గ్రామ ఉపాధ్యక్షులు బంధాల సాయిలు, ఎంపేట సాయిలు, ఉడుతల సాయిలు, గురజాల రాజయ్య, పున్నం రాజు తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీర వనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను సింగరేణి ఆర్జీ-2 ఏరియా పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

యైటింక్లైన్ కాలనీ జనంసాక్షి



తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిన్న వాల్గొట్ గ్రామంలో ఆమె విగ్రహానికి సర్పంచ్ దడివే గణేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్లు, స్థానిక దొరల అక్రమాలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. తెలంగాణ చరిత్రలో ఆమె ధైర్యం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.



చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షులు మావురపు రాములు రజక యువజన సంఘం అధ్యక్షుడు నిజానపురం చందు ల ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.



ప్రజలను దోపిడీ నుండి విముక్తి కల్పించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, తెలంగాణ తల్లిగా ఆమెను ప్రకటించాలని తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు దల్లా సురేష్ మహాజన్ స్పష్టం చేశారు.

ఎడపల్లి, జనంసాక్షి



ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో వైభవంగా చకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది, రజక సంఘం అధ్యక్షులు అల్వాల బాగారి పరుశురాములు నిర్వహించారు.



చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల బ్యూరో, జనంసాక్షి



గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట,గునుకుల కొండాపూర్,చాకలివానిపల్లి గ్రామాల్లో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం.. దొరల దౌర్జన్యాలపై తిరుగుబాటు చేసిన వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంథని రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆమె విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# గౌడ వధూవరుల పరిచయ వేదికకు విశేష స్పందన

## కుటుంబ వ్యవస్థ పటిష్ఠతకు ఇలాంటి వేదికలు దోహదం: డాక్టర్ బండి సాయన్న గౌడ్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26, ( జనంసాక్షి)**
గౌడ ఆఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా గౌడ వధూవరుల పరిచయ వేదికను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీలో ఉన్న మాచర్ల గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ వధూవరులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుమారు 500 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అమరగాని నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులు చోటుచేసుకుంటు న్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో యువతీ యువకులకు ఒకే వేదికపై పరస్పర పరిచయం కల్పించడం ద్వారా వివాహ సంబంధాల ఏర్పాటుకు సహకారం అందుతుందని అన్నారు. ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు, ఇతర ఒత్తిళ్లు లేకుండా స్వచ్ఛందంగా గోపా ఆధ్వర్యంలో పరిచయ వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వధూవరులు, వారి కుటుంబ సభ్యులు పరస్పరం మాట్లాడుకుని, ఒకరినొకరు తెలుసుకుని వివాహ నిర్ణయం తీసుకునే అవకాశం ఇలాంటి వేదికల ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల కుటుంబాల మధ్య అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్‌లో కుటుంబ వ్యవస్థ మరింత పటిష్ఠంగా ఉండేందుకు



దోహదపడుతుందని తెలిపారు.గౌడ సమాజంలోని యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేలా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు గోపా ముందుంటుందని బండి సాయన్న గౌడ్ తెలిపారు. వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఒక వేదిక కల్పించడం సామాజికంగా ఉపయోగకరమైన కార్యక్రమమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దగోని రాంమోహన్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల ప్రసాద్ గౌడ్, మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోడూరి పర్తరాం గౌడ్, రాష్ట్ర కోశాధికారి పరకాల మురళి గౌడ్, గౌరవ సలహాదారు పార్వతి నర్సయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడూరి మహేందర్ గౌడ్, దూలం తిరుపతి గౌడ్, నేరెళ్ల నాగయ్య గౌడ్, కోడూరి అనిల్ గౌడ్, గడ్డమీది రాజేశం గౌడ్, గుండ మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సంయుక్త కార్యదర్శులు రంగు దేవేందర్ గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల మల్లేశం గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు పిల్లి సత్తయ్య గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గొడిశల శ్రీనివాస్ గౌడ్, బొమ్మ కవిత గౌడ్, మంద పర్శరాం గౌడ్, దూలం అంజయ్య గౌడ్ తదితరులు హాజరయ్యారు.
కార్యక్రమంలో కేఆర్ గౌడ్స్ మ్యాట్రిమోనియల్ నిర్వాహకులు కన్న సంతోష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వధూవరుల పరిచయ కార్యక్రమానికి వచ్చిన కుటుంబాలకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం విజయవంతం కావడంతో గోపా జిల్లా శాఖ ప్రతినిధులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇద్దరు డీజే నిర్వాహకులపై కేసు నమోదు:ఎస్సై సందీప్

**మల్యాల సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**
మల్యాల మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెప్టెంబర్ 25 శుక్రవారం రోజు రాత్రి నుండి శనివారం తెల్లవారుజాము వరకు రహదారిపై డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి,అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించిన డీజే ఆపరేటర్లు పిల్లి శ్రీనివాస్,సామంతుల రాజులపై కేసు నమోదు చేసి డీజే సౌండ్ సిస్టమ్స్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# సామాజిక సేవలోనే నిజమైన తృప్తి

## యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26, ( జనం సాక్షి)**
సేవే లక్ష్యం?సమాజమే కుటుంబం అనే నినాదంతో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన?ప్రేరణ సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని వక్తలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలవకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదిక అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజ సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. తాను ఎన్ఎస్ఎస్ ద్వారా రాష్ట్రపతి అవార్డు పొందిన విషయాన్ని గుర్తుచేస్తూ, సేవా కార్యక్రమాలు తనలో బాధ్యత, క్రమశిక్షణను పెంచాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా నాయకత్వం, బృందపని, సమన్వయం, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మరో వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని కోరారు. ఐక్యూఏసీ ప్రతినిధి హర్జోత్ కౌర్ మాట్లాడుతూ విద్య అంటే ఉద్యోగం సాధించడం మాత్రమే కాదని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం కూడా ముఖ్యమన్నారు.ఆపద మిత్ర శిక్షణ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ఈ సందర్భంగా అభినందించారు. విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేసేందుకు వారి శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్నికలు, ఎస్ఐఆర్, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను కూడా వక్తలు ప్రశంసించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు అర్జున్, ఎలిజబెత్ రాణి, తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యం..

- రాజ్‌ఠాకూర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవిలో చూడాలి..
- కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు వెన్నెముక.. - రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు ముస్తఫా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా 54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నియమితులయ్యారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ముస్తఫా మాట్లాడారు.తనకు అప్పగించిన బాధ్యతను పదవీగా కాకుండా పార్టీ కార్యకర్తలపై ఉన్న నమ్మకంగా భావిస్తున్నానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనాలిఠాకూర్,దుద్దిళ్ల శీనుబాబు, రామగుండం నగర మేయర్ మహాకాళి స్వామి, బొంతల రాజేష్, కాలువ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, దీటి బాలరాజు, పాతిపెల్లి ఎల్లయ్య, మారెల్లి రాజిరెడ్డి, గట్ల రమేష్, అసిఫ్‌పాషా, గుండేటి రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లకు,నాయకులకు,తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు




తెలిపారు.ఈ పదవి నాకు కేవలం ఒక హోదా కాదని, ఇది ఒక బాధ్యతని, కార్యకర్తలపై ఉన్న నమ్మకం, రామగుండంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని ముస్తఫా పేర్కొన్నారు.తాను అధ్యక్షుడిగా కాకుండా కాంగ్రెస్ కుటుంబంలో ఒక కార్యకర్తగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని అన్నారు.కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తకు,ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడికి, ప్రజల మధ్య నిలిచిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.2028లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి,ఆయనను మంత్రి పదవిలో చూడాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త,నాయకుడు కష్టపడి పనిచేయాలని ముస్తఫా పిలుపునిచ్చారు.విలేకరుల సమావేశంలో రామగుండం నగర మేయర్ మాంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య , బొంతల రాజేష్, బాలరాజు, మోహిన్, శంకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలోనే నిజమైన తృప్తి:యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26, ( జనంసాక్షి)**
సేవే లక్ష్యం?సమాజమే కుటుంబం అనే నినాదంతో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన?ప్రేరణ సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని వక్తలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలవకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే వేదిక అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజ సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. తాను ఎన్ఎస్ఎస్ ద్వారా రాష్ట్రపతి అవార్డు పొందిన విషయాన్ని గుర్తుచేస్తూ, సేవా కార్యక్రమాలు తనలో బాధ్యత, క్రమశిక్షణను పెంచాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా నాయకత్వం, బృందపని, సమన్వయం, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మరో వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలని కోరారు. ఐక్యూఏసీ ప్రతినిధి హర్జోత్ కౌర్ మాట్లాడుతూ విద్య అంటే ఉద్యోగం సాధించడం మాత్రమే కాదని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం కూడా ముఖ్యమన్నారు.ఆపద మిత్ర శిక్షణ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ఈ సందర్భంగా అభినందించారు. విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేసేందుకు వారి శిక్షణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్నికలు, ఎస్ఐఆర్, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను కూడా వక్తలు ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు అర్జున్, ఎలిజబెత్ రాణి, తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు, వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లు పాల్గొన్నారు.



# ట్యాంక్ బండ్‌పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

## డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని కలెక్టరేట్ రోడ్డులో, చింతకుంట చౌరస్తాలో గల ఆమె విగ్రహానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... రజాకార్ల అణచివేతకు, భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి ప్రజల్లో, మహిళల్లో గొప్ప చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపిన ధీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆనాడు ఐలమ్మ చూపిన పోరాట పటిమే తదనంతర కాలంలో రజాకార్ల నుంచి విముక్తికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మూలకారకమై నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ యోధులకు సరైన గుర్తింపునిస్తున్న ప్రభుత్వం, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పునఃప్రతిష్టించి ఆమె త్యాగాలకు తగిన గౌరవం అందించాలని డిమాండ్ చేశారు. వచ్చే జయంతి నాటికల్లా ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# మంథనిలో సైబర్ నేరం..

## కేవైసీ పేరుతో రూ.30 వేలు స్వాహా

**మంథని, సెప్టెంబర్ 26, (జనంసాక్షి ):** మీ బ్యాంకు ఖాతా కేవైసీ పెండింగ్ లో ఉందని, వెంటనే అప్ డేట్ చేయకపోతే ఖాతా బ్లాక్ అవుతుందంటూ వచ్చిన నకిలీ వాట్సాప్ సందేశాన్ని నమ్మి ఓ వ్యక్తి రూ.30 వేలు పోగొట్టుకున్న ఘటన శనివారం మంథనిలో చోటుచేసుకుంది.మంథని పట్టణానికి చెందిన దేనవేన రమేష్ కు శనివారం సాయంత్రం యూనియన్ బ్యాంక్ లోగోతో వాట్సాప్ లో ఓ సందేశం వచ్చింది. "మీ ఖాతాకు సంబంధించిన కేవైసీ పెండింగ్ ఉంది, ఖాతా బ్లాక్ చేయబడుతుంది" అని హెచ్చరికతో కూడిన మెసేజ్ చూసి ఆందోళన చెందిన రమేష్ అందులో ఉన్న లింక్ పై క్లిక్ చేశాడు. వెంటనే అవతలి వ్యక్తి ఫోన్ చేసి మరో లింక్ పంపి వివరాలు నమోదు చేయాలని కోరాడు. దీంతో రమేష్ తన ఏటీఎం కార్డు నంబర్, సీవీవీ, పిన్ నంబర్ ను అవతలి వ్యక్తికి చెప్పాడు. నిమిషాల వ్యవధిలోనే అతని ఖాతా నుండి రూ.30 వేలు డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. తాను సైబర్ మోసానికి గురయ్యానని గ్రహించిన రమేష్ వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

**బ్యాంకులు ఎప్పుడూ లింక్ పంపవు**

ఎవరైనా బ్యాంకు పేరుతో కేవైసీ అప్ డేట్ చేయమని వాట్సాప్ లో లింక్ లు పంపితే క్లిక్ చేయవద్దని, ఏటీఎం పిన్, సీవీవీ, ఓటీపీ ఎవరికీ చెప్పవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అనుమానాస్పద సందేశాలు వస్తే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ కార్యక్రమాల్లో కలిసి పనిచేయాలి..

## లేదంటే వేటుకు సిద్ధం కావాలి: తిరుపతి గౌడ్



**గంభీరావుపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కాంగ్రెస్‌లో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్, యువ నాయకుడు కటకం శ్రీధర్ పంతులు ఆధ్వర్యంలో శనివారం శ్రీదత్త సాయి గార్డెన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.. మండల అధ్యక్ష పదవి చేపట్టిన నాటి నుంచి కొందరు తనతో సర్దుబాటు కాలేక పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఎండీ హమీద్, పర్స హనుమాన్లు పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.పార్టీ సభ్యత్వం, బాధ్యతలకు సంబంధించి ఎవరైనా పార్టీ కార్యక్రమాలను వ్యతిరేకంగా నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇప్పటికే నాలుగుసార్లు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు ఆరోపిస్తూ, ఇకపై ఒకే పార్టీలో రెండు వర్గాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.తనతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పనిచేయడానికి ఇప్పటికీ అవకాశం ఉందని, కలిసి వస్తే సంతోషిస్తానని తెలిపారు.విభేదాలు కొనసాగితే సుమారు 500 మంది కార్యకర్తలతో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేసి, పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మల్యాల రాజేవీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల భాగ్యలక్ష్మి, జోగు సురేష్, ఎర్ర కిషన్‌గౌడ్, రామచంద్రగౌడ్, రాహుల్ అంజిరెడ్డి, గొల్ల నిశాంత్, వెంకటస్వామి, సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# కొండగట్టులో వైభవంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**మల్యాల సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు ఘనంగా ముగిసాయి.శనివారం తెల్లవారుజామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆగమ శాస్త్రానుసారం మూలమంత్ర హోమాలను, కుంభ ప్రోక్షణ, మహాపూర్ణాహుతి వేద పండితుల ఆధ్వర్యంలో అర్చకులకు,ఆలయ సిబ్బందికి,భక్తులకు పవిత్ర ప్రదానం చేసి మహదాశీర్వచనం ముగింపు కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి యాగశాల నుంచి దేవాలయం వరకు ఉత్సవమూర్తులతో పాటు పవిత్రాలను తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు.ఆలయ ఈవో అంజన రెడ్డి,ప్రధాన అర్చకుడు చిరంజీవి,వేద పండితులు అర్చకులు అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.




### యూరియా యాప్ ను తొలగించి

# పాత పద్ధతినే కొనసాగించాలి

## సాలంపాడ్ మాహాజన సభలో రైతుల తీర్మానం

**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** యూరియా యాప్ ను తొలగించి పాత పద్ధతిలోనే కొనసాగించాలని సాలంపాడ్ రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం సాలూర మండలం సాలంపాడ్ సహకార సంఘం మాహాజన సభ సహకార సంఘం చైర్మన్ జి బ్రహ్మ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి కార్ల శ్రీనివాస్ జమ ఖర్చుల వివరాలు , వ్యాపార ఖాతా, లాభ నష్టాల ఖాతా మరియు సంఘ లావాదేవీలు చదివి వినిపించడం జరిగింది. అనంతరం మహాజన సభ చర్చించి ఆమోదించి ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ మేరకు యూరియా యాప్ ను తొలగించి పాత పద్ధతిలోనే ఎరువులను అందించాలని, సహకార సంఘం నిర్మాణంలో ఇంకా మిగిలిన 460 ఫీట్లకు సంబంధించి డిటిసిపి అనుమతి తీసుకోవాలని, మ్యాచర్ మిషన్ కొనుగోలు చేయాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఏ మేరకు సంఘం 91 లక్షల రూపాయలలో లాభాల బాటలో పయనిస్తుందని ఇందుకు సహకరించిన పాలకవర్గం, రైతులకు సహకార సంఘం చైర్మన్ జి బ్రహ్మరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి కార్ల శ్రీనివాస్, సభ్యులు పెద్ద వీరయ్య, నాగిరెడ్డి, వెంక రెడ్డి, విజయలక్ష్మి, సాలంపాడ్ సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి, సాలంపాడ్ క్యాంపు సర్పంచ్ తూము అంజమ్మ, తూము రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, నరసింహ, పాండు, శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు నీటి విడుదల



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయడంపై ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మామిడి రాజుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్‌కు నీరు చేరడంతో మండల రైతులకు సాగునీటి భరోసా కలిగిందన్నారు. సాగునీటి కోసం ప్రత్యేక చొరవ చూపిన టీపీసీసీ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోటీ పరీక్షలతో విద్యార్థుల ప్రతిభకు పదును

## ఎస్ఆర్ఎఫ్ మ్యాథ్స్ ఒలింపియాడ్ విజేతలకు బహుమతుల ప్రదానం

**సిరికొండ సెప్టెంబర్ 26(జనంసాక్షి ) :** పోటీ పరీక్షలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీసేందుకు దోహదపడతాయని సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు అన్నారు. శనివారం సత్యశోధక్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి. రాములు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే గణితంపై ఆసక్తి పెంపొందించుకుని, విషయ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించవచ్చన్నారు. పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన 6వ తరగతి విద్యార్థులు జి. యశస్వి, బి. భవ్యశ్రీ, ఎన్. లక్షణ, జి. సుచరిత, టి. రిశ్విక్, టి. భగత్, బి. కరుణాకర్; 5వ తరగతి విద్యార్థులు ఏ.



ఆశ్రీత, ఏ. నిత్యశ్రీ, ఎన్. అనన్య, సి. హెచ్. అభిలాష, జి. చిన్మయి, డి. ఆధ్య, బి. మనోజ్; 4వ తరగతి విద్యార్థులు వై. ప్రజ్వల్, ఎన్. విష్ణులకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 జనంసాక్షి:** జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్, జీవి రామకృష్ణ, కార్పొరేటర్లు ఆదిత్య పాటిల్, ప్రవీణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# హోటల్స్, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## FSSAI లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న వ్యాపారాలకు నోటీసులు.. సింథటిక్ ఫుడ్ కలర్స్ ధ్వంసం

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి):** తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లో హోటల్స్, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటల్స్, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీల్లో కొన్ని ఆహార వ్యాపార సంస్థల్లో పరిశుభ్రత లోపాలను అధికారులు గుర్తించారు. అలాగే ఈూాంఎ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహిస్తున్న వారిని గుర్తించి నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయానికి సంబంధించి నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. ఆహారంలో వినియోగించేందుకు నిల్వ ఉంచిన సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానితంగా ఉన్న పలు ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించి, నాణ్యత నిర్ధారణ కోసం నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపించారు. ల్యాబొరేటరీ నుంచి వచ్చే నివేదికల ఆధారంగా ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థి ఎంపిక

## రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభతో జాతీయ జట్టుకు కె. అజయ్



**సిరికొండ సెప్టెంబర్ 26(జనం సాక్షి ):** సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కె. అజయ్ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 27 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీ స్పోర్ట్స్ క్యాంపస్‌లో నిర్వహించనున్న 39వ సబ్-జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ అండర్-15 బాలుర విభాగంలో అజయ్ పాల్గొననున్నాడు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల్లో అజయ్ ప్రతిభ కనబరిచాడు. అతని ప్రదర్శనతో రాష్ట్ర జట్టు ద్వితీయ స్థానంలో నిలవడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అజయ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి ఎంపికకు సహకరించిన తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయస్థాయి వేదికపై క్రీడాస్ఫూర్తితో రాణించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# జెండా జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 జనంసాక్షి:** నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శనివారం నిర్వహించిన జెండా జాతరలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ న ా ర్య న ా ర ా య ు ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందూరులో ఏళ్లుగా జెండా జాతర ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భాద్రపద మాసంలో వినాయకచవితికి ముందు జెండా జాతర ప్రారంభం అవుతుందన్నారు. జెండా ఆలయం నుంచి శోభాయాత్రగా పులాంగ్ వరకు కొనసాగి, అక్కడ వారం రోజులపాటు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు దర్శించుకొని వేంకటేశ్వర స్వామి కృపా కటక్షాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

- డప్పుల దరువులు.. బ్యాండ్ మేళాలు.. కోలాటాల సందడి.. భక్తుల జయజయధ్వానాలు
- భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** బాన్సువాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. డప్పుల దరువులు, బ్యాండ్ మేళాలు, కోలాటాల ప్రదర్శనలు, భక్తుల జయజయధ్వానాలతో పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గణనాథుల శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకుంటున్నారు. నిన్న రాత్రి నుంచి ప్రారంభమైన గణేష్ నిమజ్జన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిన్న రాత్రి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాల నుంచి శనివారం కొనసాగుతున్న శోభాయాత్ర వరకు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ, భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఎస్పీ రాజేష్ చంద్ర బాన్సువాడలోని మినీ ట్యాంక్ బండ్‌తో పాటు ఇతర నిమజ్జన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీ, శోభాయాత్ర మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో డప్పుల దరువులు, బ్యాండ్ మేళాలు, కోలాటాల ప్రదర్శనలు, భక్తుల జయజయధ్వానాలతో సందడి నెలకొంది. భక్తి, సంప్రదాయం, ఉత్సాహం కలగలిసిన వాతావరణంలో భక్తులు గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, డీఎస్పీ కిషన్ రెడ్డి, బాన్సువాడ టౌన్ ఎస్‌హెచ్‌ఓ బి. నరహరి, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర మార్గాల్లో నిరంతరం విధులు నిర్వహిస్తూ భద్రతను పర్యవేక్షిస్తున్నారు.







# ట్రాఫిక్ నియంత్రణకు మెడికవర్ బారికేడ్లు..

## - రూ.70 వేల విలువైన 10 బారికేడ్లు పోలీసులకు అందజేత..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సహకరించే ఉద్దేశంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామగుండం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు రూ. 70 వేల విలువైన 10 ట్రాఫిక్ బారికేడ్లను అందజేసింది. రామగుండం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో బారికేడ్లను పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణ, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు బారికేడ్లను వినియోగించనున్నట్టు తెలిపారు. ప్రజల రహదారి భద్రతకు ప్రైవేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో సహకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్, హరీష్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**
చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే చాకలి ఐలమ్మ ఆశయాలకు నిజమైన నివాళి అని అన్నారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆమె సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేస్తూ, ఆమె ఆశయాల సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పు ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, ఎౌఊాబ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.





## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాటి నైజాం భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని కొనియాడారు. తన హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ, ధైర్యం నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ మహేష్, టీపీఓ వినీత్, మేనేజర్ భాగ్యలక్ష్మి, ఆర్ఐ సాయిలు, టీపీబీఓలు సాయికిరణ్, మల్లికార్జున్, గంగభూషన్, ప్రశాంత్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

## మన అంగన్వాడి మన బాధ్యత

# 9 వ జాతీయ పోషణ మాసం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 జనం సాక్షి:**
9 వ జాతీయ  పోషణ మాసం సందర్భయముగా శానివారం మెప్మా టౌన్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులకు  మన అంగన్వాడీ మన భాద్యత పైన ,పోషకాహారం ,రక్తహీనత పైన అంగన్వాడీ లలో అందించే సేవలు గర్బవతులకు అందించే సేవలు,గ్రోత్ మానిటరింగ్ పైన ,హాట్ కుక్ డ్ మీల్, ప్రీస్కూల్ పైన  జిల్లా సంక్షేమాధికారిణి డి సౌందర్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో టీ యల్ యఫ్ అధ్యక్ష కార్యదర్శులు, యస్ యల్ యఫ్ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారులకు ఉచిత ఆరోగ్య, కంటి, రక్త పరీక్షలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనంసాక్షి )**
రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి, చి.నా.ఖీ.ఆ. ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వీరేశం, టీబీ అధికారి డాక్టర్ ప్రవీణ్ హాజరై చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే పిల్లల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలను గుర్తించి, సకాలంలో వైద్య పరీక్షలు చేయించడం ద్వారా తగిన చికిత్స అందించవచ్చని వారు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చి.నా.ఖీ.ఆ. ఆర్గనైజేషన్‌కు చెందిన రాణి, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు సబ్బాని కృష్ణ హరి, కార్యదర్శి సోమిశెట్టి సంతోష్ కుమార్, ట్రెజరర్ బైరయ్య, రోటేరియన్లు శంకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## నీటి సంరక్షణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**సదాశివనగర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**
ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి నీటి సమస్య తీవ్రతను తగ్గించాలని అధికారులు సూచించారు. వికసిత్ భారత్?గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పథకంలో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనుల గుర్తింపుపై శనివారం సదాశివనగర్ రైతువేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రామారెడ్డి, గాంధారి, సదాశివనగర్ మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో శాస్త్రీయ పద్ధతిలో నీటి సంరక్షణ పనులను గుర్తించడం, వాటిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంపై అవగాహన కల్పించారు. శిక్షణలో భాగంగా మర్కల్ గ్రామ సామాజిక చిత్రపటం, గ్రామ వనరుల పటాలను శిక్షణార్థుల భాగస్వామ్యంతో రూపొందించారు. పటాల్లో పొందుపరిచిన వివరాలతో పాటు పథకంలో చేపట్టేందుకు అవకాశం ఉన్న 375 రకాల పనులను అధికారులు సవివరంగా వివరించారు.

**ఐదు రోజుల్లో పనుల గుర్తింపు**

శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తుల భాగస్వామ్యంతో వచ్చే ఐదు రోజుల్లో వివిధ రకాల పనులను గుర్తించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే గ్రామసభల్లో గుర్తించిన పనులన్నింటినీ ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని తెలిపారు. గ్రామసభల ఆమోదం అనంతరం గుర్తించిన పనులకు సెక్యూర్ సాఫ్ట్‌వేర్‌లో అంచనాలు రూపొందించి, పరిపాలనా అనుమతులు పొందిన వెంటనే పనులను నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. తద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు నీటి సంరక్షణ పనుల ద్వారా భూగర్భ జలాలను పెంచేందుకు కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ, ఎంపీడీవో సంతోష్ కుమార్, సాయిబాబా, గణేష్‌తో పాటు స్థానిక ఉపాధి హామీ సిబ్బంది, మూడు మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో హెచ్ఐవీ, లైంగిక సంక్రమణ వ్యాధులపై అవగాహన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**
తెలంగాణ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్లు 1, 2 ఆధ్వర్యంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు హెచ్ఐవీ, లైంగిక సంక్రమణ వ్యాధులపై ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ, లైంగిక సంక్రమణ వ్యాధులపై అనుమానాలు లేదా ఆందోళనలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా నిపుణుల సలహా, కౌన్సెలింగ్ తీసుకోవడంతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ ప్రమాదాన్ని స్వయంగా అంచనా వేసుకునేందుకు అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ సాధనం గురించి వివరించారు. ఉచితంగా, గోప్యంగా సమాచారం, కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం పొందేందుకు జాతీయ ఎయిడ్స్ హెల్ప్‌లైన్ 1097ను సంప్రదించాలని తెలిపారు. డా. భార్గవి, ప్రోగ్రామ్ ఆఫీసర్




(ఏఆర్‌వీ/ఎయిడ్స్, కుష్ఠు వ్యాధి), హెచ్ఐవీ నివారణ, కౌన్సెలింగ్, పరీక్షలు, చికిత్సా సేవలపై అవగాహన కల్పించారు. ఎం. నవీన్, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్, డీఏపీసీయూ, నిజామాబాద్, ఎస్‌కే. మొయిజ్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్, డీఏపీసీయూ, నిజామాబాద్, విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రజారోగ్య సేవలను వివరించారు. గౌతమి, క్లస్టర్ కోఆర్డినేటర్, శాంతి, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ విద్యార్థులతో మాట్లాడి, అవసరమైన సమయంలో సంబంధిత ఆరోగ్య సేవలను పొందడం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం.బి. బ్రహ్మారాంబిక, ఎన్ఎస్ఎస్ యూనిట్?1 ప్రోగ్రామ్ ఆఫీసర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్, ఎన్ఎస్ఎస్ యూనిట్?2 ప్రోగ్రామ్ ఆఫీసర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఆరోగ్య నిపుణులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.